

పద్మారావుకు గుమ్మడికాయతో దిష్టి తీస్తున్న మహిళలు



చంద్రబాబునగర్‌లో ముస్లిం బాలికతో సరదాగా మాట్లాడుతున్న పద్మారావు



లాలాపేటలో ఓటరుతో కరచాలనం చేస్తున్న పద్మారావు



తార్నాక డివిజన్‌లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్‌ఎస్ నగర సంయుక్త కార్యదర్శి గుండవేణి రాజేష్ గౌడ్ (పెద్దన్న) ఇంటింటికీ తిరుగుతూ ప్రజలకు కరపత్రాలను అందజేసి కారు గుర్తుకు ఓటు వేసి పద్మారావు గౌడ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు భువనగిరి కిరణ్ గౌడ్, క్రాంతి కుమార్ గౌడ్, వెంకటేష్, ప్రకాష్, వసంత, శేఖర్, అనిల్, అశ్విన్, లడ్డూ, శంకర్, రవి, గోవిందన్, వేణు, క్రిష్ణలు పాల్గొన్నారు.– అడ్డగుట్ట, నవంబర్ 6

## బీసీల డిమాండ్లపై స్పష్టమైన ప్రకటన చేయాలి

కాచిగూడ,నవంబర్ 6: నేడు హైదరాబాద్‌లో తలపెట్టిన బహిరంగ సభలో పాల్గొననున్న ప్రధాని నరేంద్రమోదీ బీసీల డిమాండ్లపై స్పష్టమైన ప్రకటన చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం డిమాండ్ చేశారు. సోమవారం రాత్రి ఆయన మాట్లాడుతూ బీసీల కులగణన, మహిళా బిల్లులో బీసీ కోట, కేంద్రంలో బీసీ మంత్రిత్వశాఖ, ఇతర బీసీల డిమాండ్లపై స్పష్టమైన ప్రకటన చేయాలని ఆయన డిమాండ్ చేశారు. చౌటుప్పల్ సురేశ్, కిరణ్, పండరినాథ్, జయరాజ్, నరేందర్ పాల్గొన్నారు.

## బస్తీ కమిటీ ఎన్నికల్లో ఎర్రం శేఖర్ గెలుపు

రాంనగర్ డివిజన్ అంబేద్కర్‌నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీ సీ నియర్ నేత ఎ ర్రం శేఖర్ విజయం సాధించారు. సోమవారం జరిగిన బస్తీ కమిటీ ఎన్నికల్లో మొత్తం 427 ఓట్లు పోలవగా ఎర్రం శేఖర్ 34 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఎర్రం శేఖర్‌కు 195 ఓట్లు రాగా, సమీప ప్రత్యర్థి మధుకు 161, ఓట్లు, కె.మల్లేశ్‌కు 71 ఓట్లు పోలయ్యాయి. ఎర్రం శేఖర్ 34 ఓట్ల మెజార్టీతో విజయం సాధించినట్లు బస్తీ సంఘం ప్రతినిధులు ప్రకటించారు. ఎర్రం శేఖర్ మాట్లాడుతూ అంబేద్కర్‌నగర్ బస్తీ సమస్యల పరిష్కారం కోసం కృషి చేయనున్నట్లు తెలిపారు.



చల్లంగా ఉండు అన్నా..లాలాపేటలో పద్మారావును ఆశీర్వదిస్తున్న మహిళ



ప్రచారంలో భాగంగా పార్టీ శ్రేణులతో పద్మారావు

# ఎన్నికల వేళ..ఆగమాగం కావొద్దు

- ప్రజల గుండెల్లో నిలిచిపోయిన కేసీఆర్ ప్రభుత్వం: పద్మారావు
- జన హోరుతో జోరు కొనసాగిస్తున్న కారు
- గులాబీ సంద్రంగా మారిన తార్నాక హోరెత్తుతున్న ప్రచారం

ఉస్మానియా యూనివర్సిటీ, నవంబర్ 6: ప్రజలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ కేసీఆర్ ప్రభుత్వం ప్రజల గుండెల్లో నిలిచిపోయిందని డిప్యూటీ స్పీకర్, బీఆర్‌ఎస్ సికింద్రాబాద్ నియోజకవర్గ అభ్యర్థి తీగుళ్ల పద్మారావుగౌడ్ అన్నారు. బీఆర్‌ఎస్ పార్టీకి హ్యాట్రిక్ గెలుపు ఖాయమని పునరుద్ఘాటించారు. తార్నాక డివిజన్ పరిధిలో డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతా శోభన్‌రెడ్డి, బీఆర్‌ఎస్ కార్మిక విభాగం అధ్యక్షుడు మోతె శోభన్‌రెడ్డితో కలిసి ఆయన సోమవారం విస్తృతంగా పర్యటించారు. డివిజన్‌లోని లాలాపేట, సత్యనగర్, లక్ష్మీనగర్, సిరిపురి కాలనీ, చంద్రబాబునగర్ తదితర ప్రాంతాల్లో పాదయాత్ర చేపట్టారు. ఆయా ప్రాంతాల్లో మహిళలు సంప్రదాయబద్ధంగా మంగళహారతులతో స్వాగతం పలకడంతో వివిధ ప్రాంతాలు గులాబీ మయంగా మారాయి. ప్రజల నుంచి అపూర్వ స్పందన లభించడంతో బీఆర్‌ఎస్ నాయకులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పద్మారావు మాట్లాడుతూ గడిచిన యాభై ఏళ్లలో చేపట్టలేని అభివృద్ధి పనులను తాము కేవలం తొమ్మిదేళ్లలో పూర్తి చేశామని గుర్తుచేశారు. తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు ఉపకరించే సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతోందని, వాటిని ప్రజలు సద్వినియోగం చేసుకునేలా తాము చొరవ చూపి, ఏర్పాట్లు చేశామన్నారు. నియోజకవర్గంలో కొత్తగా జూనియర్, డిగ్రీ కళాశాలలను నెలకొల్పడంతో పాటు అనేక అభివృద్ధి పనులను చేపట్టామని చెప్పారు. ఈ ఎన్నికల్లో గెలిపిస్తే రెట్టించిన ఉత్సాహంతో ప్రజలకు మరింత ప్రయోజనకారిగా నిలుస్తామని చెప్పారు. అన్ని రంగాల్లో సికింద్రాబాద్‌ను అగ్రగామిగా నిలిపేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కంది శైలజ, రాసురి సునీత, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



లాలాపేటలో ప్రజలకు అభివాదం చేస్తున్న పద్మారావు, డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతా శోభన్‌రెడ్డి



సత్యనగర్‌లో గజమాలతో పద్మారావుకు స్వాగతం పలుకుతున్న పార్టీ నాయకులు



సిరిపురి కాలనీలో వృద్ధురాలితో మాట్లాడుతున్న పద్మారావు



లక్ష్మీనగర్‌లో పద్మారావు, డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతా శోభన్‌రెడ్డిలను సన్మానించిన ప్రజలు